News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :184 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బనకచర్ల ప్రాజెక్టుపై తేల్చాల్సింది కేంద్రమే!

- బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభ్యంతరం
- మిగులు జలాల వాటాలు తేలాకే కొత్త ప్రాజెక్టులు కట్టాలని స్పష్టీకరణ
- నీటి వాటాలపై నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమేనన్న భట్టి
- విశాఖలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం
- ఓట్ల తొలగింపుతో బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపణ



:గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. మిగులు జలాల్లో తెలుగు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే గోదావరిపై ఎలాంటి కొత్త ప్రాజెక్టులు నిర్మించినా అది చట్టబద్ధంగా, న్యాయంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. నీటి వాటాలను నిర్ధారించాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నా రు.'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొనేం దుకు విశాఖపట్నంలో వచ్చిన భట్టి విక్రమార్క, మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. నదీ జలాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం తమ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తయి, నీటి కేటాయింపులు జరిగిన తర్వాతే మిగులు జలాల అంశంపై ఒక స్పష్టత వస్తుందని ఆయన వివరించారు.అయితే, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టును గట్టిగా సమర్థించారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి పోయే గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలించి రాయలసీమను అభివృద్ధి చేయాలనేది తమ లక్ష్యమని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరదల వల్ల తాము నష్టపోతున్నామని, అలాంటి వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.

**'ఓట్ల చోరీ' నిరసనలో పాల్గొన్న భట్టి**

ఇదే పర్యటనలో, భట్టి విక్రమార్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం పౌర హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించి, బోగస్ ఓట్లను చేర్చడం ద్వారా బీజేపీ లబ్ధి పొందిందని ఆరోపించారు. ఈ విషయంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా మోదీ ప్రభుత్వాన్ని నిలదీశారని గుర్తుచేశారు. అయినప్పటికీ, ఎన్నికల సంఘం బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన విమర్శించారు.

వివరాలు 2లో..

## ఆధారాలైనా చూపండి.. క్షమాపణైనా చెప్పండి

- సంతకం చేసిన అఫిడవిట్ వారంలో సమర్పించండి
- లేదంటే మీ ఆరోపణలు నిరాధారమని భావిస్తాం
- మా భుజంపై తుపాకి పెట్టి రాజకియాలు చేయొద్దు
- 'జీరో హౌస్ నంబర్' కింద కొందరికి ఓటుహక్కు కల్పిస్తున్నాం
- వారిని నకిలీలంటే పేదల్ని అవమానించినట్లే
- రాహుల్ ఆరోపణల్ని ఖండించిన సీఈసీ జ్ఞానేశ్



ఓట్ల చోరీ జరిగిందంటూ పదేపదే ఆరోపిస్తున్న కాం గ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దానికి తగ్గ ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని 'భారత ఎన్నికల సంఘం' (ఈసీఐ) డిమాండ్ చేసింది. ఆయన వద్ద ఆధారాలుంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీచేసింది. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ స్పష్టంచేశారు. ఈసీ భుజాన తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఎలాంటి ఆధారాల్లేకుండా ఓటర్లపై నకిలీలనే ముద్రవేసే ఎత్తులను తాము అంగీకరించబోమని స్పష్టంచేశారు. కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓటర్లపై రాహుల్ ఫిర్యాదు

## వచ్చే నెలాఖరులో స్థానికం

**23న పీఏసీ సమావేశం... సీనియర్ నేతల అభిప్రాయాల సేకరణ**

**ఆ తరువాతే ఎన్నికలపై నిర్ణయం**

స్థానిక సంస్థల ఎన్నికలను వచ్చే నెలాఖరులో నిర్వహించాలనే దిశగా అధికార పార్టీలో చర్చలు సాగుతున్నాయి. సెప్టెంబరు ఆఖరులోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలున్నందున అప్పటివరకూ సమయం తీసుకోవాలని పార్టీ నేతలు కొందరు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తాజా సమాచారం. మరోవైపు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 23న రాష్ట్ర కాంగ్రెస్ 'రాజకీయ వ్యవహారాల కమిటీ' (పీఏసీ) సమావేశం ఏర్పాటు చేయాలని పీసీసీకి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అందులో సీనియర్ నేతల అభిప్రాయాలు తీసుకుని, అత్యధికుల సూచనల

వివరాలు 2లో..



## భాజపాను అఫిడవిట్ అడగలేదేం

- ఈసీ బెదిరింపులకు భయపడను: రాహుల్
- బిహార్‌లో మొదలైన 'ఓటర్ అధికార్ యాత్ర'
- 'ఓటర్ అధికార్ యాత్ర'లో రాహుల్, తేజస్వి




ఎన్నికల సంఘం (ఈసీ)పై మీడియా ఎదుట తాను చేసిన ఆరోపణలకు అఫిడవిట్ అడిగారని, అనురాగ్ ఠాకుర్ వంటి భాజపా నేతలు అదే మాట్లాడినా ఈసీ పట్టించుకోదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ నిలదీశారు. "మోదీ, అమిత్ షా, ఈసీ స్పష్టంగా వినాలి.. మీ అధికారుల బెదిరింపులకు నేను, తేజస్వి భయపడబోం. ప్రజలకు నిజాలు చెబుతూనే ఉంటాం" అని అన్నారు. భాజపాతో కలిసి ఈసీ ఓట్ల అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఇప్పుడు యావత్తు దేశానికి తెలిసిపోయిందన్నారు. బిహార్‌లోని 20 జిల్లాల మీదుగా 1,300 కిలోమీటర్ల మేర కొనసాగే 'ఓటర్ అధికార్ యాత్ర'ను సాసారాం నగరం నుంచి ఆదివారం ప్రారంభించిన రాహుల్ ఈసీపై ఆరోపణలను

వివరాలు 2లో..

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- గతంలో జారండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి

వివరాలు 2లో..



## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కలయికే ఇండియా.. మనం లేకుంటే దేశమే లేదు



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కలయికే భారత దేశమని.. మనం లేకుంటే అసలు దేశమే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. ఆదివారం (ఆగస్ట్ 17) రవీంద్రభారతి లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీస్ సమైక్య

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో అపశ్రుతి.. ఐదుగురి మృతి!

- రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో ఆదివారం అర్ధరాత్రి ఘటన
- శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిన్న రాత్రి స్థానికంగా రథ యాత్ర
- రథాన్ని లాగుతున్న వాహనం చెడిపోవడంతో దాన్ని పక్కకు నిలిపివేసిన యువకులు
- రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లే క్రమంలో 9 మందికి విద్యుద్ఘాతం
- ఐదుగురు అక్కడికక్కడే మృతి.. మరో నలుగురికి ఆసుపత్రిలో చికిత్స



వివరాలు 2లో..

## 'కాళేశ్వరం'పై మరో కుట్ర

- జలాశయాల మోటార్లు రోజా ఆన్-ఆఫ్ చేస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

వివరాలు 2లో..



# ‘కాళేశ్వరం’పై మరో కుట్ర

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి 62 వేల క్యూసెక్కుల వరద నీటిని గేట్లుఎత్తి సముద్రంలోకి వదలడం కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. “మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు విషయమై మరో కుట్ర జరుగుతోంది. జలాశయాలకు సంబంధించి మోటార్లు రోజూ ఆన్-ఆఫ్ చేస్తున్నారు. అలాచేస్తే అవి కాలిపోతాయని బీహెచ్‌ఈఎల్ గతంలోనే హెచ్చరించింది. కాలిపోతే అదికూడా మాపై మోపాలనే కుట్ర జరుగుతోంది. మేడిగడ్డకు కావాలనే మరమ్మతులు చేయడంలేదు. అది మొత్తం కూలిపోవాలని చూస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నడూ వ్యవసాయం చేసినోళ్లు కాదు. వారికి నీటి విలువ తెలియదు. గోదావరి పరీవాహక

ప్రాంతాల్లో 60 శాతం రిజర్వాయర్లు ఖాళీగా ఉన్నాయి. మాపై కోపం ఉంటే శిక్ష వేయాలి తప్ప.. రైతులపై పగ, ప్రతీకారాలు ఎందుకు? ‘కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి’లాగా కాళేశ్వరం ప్రాజెక్టు ఉంటే.. ఈ ప్రభుత్వం నీటిని వదిలేసి పడావు పడేలా చేస్తోంది.
గాయత్రి, నందిమేడారం ప్రాజెక్టుల్లో పంపులు రెడీగా ఉన్నాయి. ఆన్‌చేస్తే రోజుకు 2 టీఎంసీల నీళ్లు మిడ్‌మానేరుకు వస్తాయి. ఎలిమినేటి మాధవరెడ్డి, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, దేవాదులలోనూ మోటార్లు ఆన్‌చేసి నీటిని విడుదల చేయడంలేదు. మేం చూస్తూ ఊరుకోం. లక్షల మంది

రైతులతో వెళ్లి నీటిని విడుదల చేసుకుంటాం. మంత్రికి వారం రోజుల క్రితం లేఖ రాసినా పట్టించుకోలేదు. ‘కాళేశ్వరం ప్రాజెక్టు కూలింది..’ అని గోబెల్స్ ప్రచారాన్ని నిజం చేయడం కోసమే మోటార్లు ఆన్ చేయడం లేదు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు మళ్లీ చెప్పులు లైన్లోపెట్టి పడిగాపులు కాసే పరిస్థితి నెలకొంది” అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో భారాస రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో అపశ్రుతి.. ఐదుగురి మృతి!

హైదరాబాద్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగలడంతో కరెంట్ షాక్ కారణంగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం అర్ధరాత్రి రామంతాపూర్‌లోని గోకులేనగర్‌లో ఈ విషాద ఘటన జరిగింది. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిన్న రాత్రి స్థానికంగా రథాన్ని ఊరేగించారు. అయితే, రథాన్ని లాగుతున్న వాహనం చెడిపోవడంతో దాన్ని పక్కకు నిలిపివేసిన యువకులు.. రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దాంతో రథాన్ని లాగుతున్న 9 మంది యువకులు కరెంట్ షాక్‌కు గురయ్యారు. స్పృహతప్పి పడిపోయిన వారిని వెంటనే స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ, అప్పటికే ఐదుగురు చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ కూడా ఉన్నట్లు సమాచారం. మృతులను రుద్రవికాస్(39), కృష్ణ యాదవ్(21), శ్రీకాంత్ రెడ్డి(35), రాజేంద్రరెడ్డి(45), సురేశ్ యాదవ్ (34)గా గుర్తించారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.
రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.
ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు

7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది.
మరోవైపు, ప్రతిపక్ష ‘ఇండియా’ కూటమి కూడా తమ తరపున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

# వచ్చే నెలాఖరులో స్థానికం

- మొదటి పేజి తరువాయి

మేరకు ఎన్నికలపై తుది నిర్ణయం ప్రకటించాలని నిర్ణయించారు. ఆదివారం మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వీహెచ్‌లు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించారు. కొందరు మంత్రులు వెంటనే ఎన్నికలు పెట్టాలని కోరుతున్న విషయం వీరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్ల కోసమే కులగణన సర్వే చేసి... అసెంబ్లీలో బిల్లు ఆమోదించి రాష్ట్రపతికి పంపినందువల్ల దానికి కట్టుబడి ఉన్నామనే సందేశాన్ని ప్రజలకు పంపాల్సి ఉంటుందని ముగ్గురు నేతలు సీఎంకు చెప్పినట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లకు కేంద్రం నుంచి స్పందన రాకపోవడంతో ఏం చేయాలనేదానిపైనా సమావేశంలో చర్చించారు. పార్టీపరంగా రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందనే కోణంలో సమాలోచనలు జరిపినట్లు నేతలు తెలిపారు. రిజర్వేషన్ల అంశం తేలేవరకూ స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి వీలుగా అవసరమైతే హైకోర్టును మరింత గడువు అడిగే అవకాశాలనూ పరిశీలించాలని మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించినట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ఎప్పటివరకు జాప్యం చేస్తుందో తెలియనందున ఏం చేయాలో తేల్చేందుకు పీఏసీ సమావేశంలో చర్చించాలని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది.

### క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై చర్చ

పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపైనా సీఎంతో ముగ్గురు నేతలు చర్చించారు. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు, పాత కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తలెత్తుతున్న విభేదాలను చక్కదిద్దాలని పీసీసీ అధ్యక్షుడికి రేవంత్‌రెడ్డి సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే నేతలపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ విచారణ జరుపుతోందని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నందున నేతల మధ్య సఖ్యత కుదిర్చి... అందరూ కలసికట్టుగా పనిచేసేలా చూడాలని సమావేశంలో నిర్ణయించారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కలయికే ఇండియా.. మనం లేకుంటే దేశమే లేదు

- మొదటి పేజి తరువాయి

ఆధ్వర్యంలో నేషనల్ కన్వెన్షన్ అండ్ ఫెలిస్టేషన్
కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశాన్ని ఏలుతున్న వారు మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై ఫైర్ అయ్యారు. మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమన్నారు. మహారాష్ట్రలో బీజేపీ గెలవడానికి మోడీ ఓట్ చోరీ చేశాడని ఆరోపించారు.
దేశంలో కార్పొరేట్ శక్తులను పెంచి పోషించడానికే బీజేపీ పార్టీ పనిచేస్తుందని విమర్శించారు. మత వాద శక్తులను అడ్డుకోవాలని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాహుల్ గాంధీ వెంట నిలబడాలని పిలుపునిచ్చారు.

# ఆధారాలైనా చూపండి.. క్షమాపణైనా చెప్పండి

- మొదటి పేజి తరువాయి

చేసినందున వారంలోపు తప్పనిసరిగా ప్రమాణపత్రం దాఖలుచేసి, ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఓట్ల చోరీపై రాహుల్ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి 85 నిమిషాలసేపు మీడియాతో మాట్లాడారు.

### అందరి సమక్షంలోనే ఎస్ఐఆర్

“బిహార్‌లో ప్రత్యేక ముమ్మర సవరణ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) కింద ప్రాథమిక ఓటర్ల జాబితాను బూత్‌స్థాయి అధికారులు(బీఎల్‌వోలు), రాజకీయపార్టీల ఏజెంట్లు, సర్పంచుల సమక్షంలోనే తయారుచేశాం. వారందరి సంతకాలు, వీడియో సాక్ష్యాలు ఉన్నాయి. ఏవైనా తప్పులుంటే ఫిర్యాదుచేయడానికి సెప్టెంబరు 1 వరకు సమయం ఉంది. 90,000 మంది బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి 7.89 కోట్లమందికి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తే 30 రోజుల్లోపు అందులో 7.24 కోట్ల ఫారాలు వివరాలతో మాకు అందాయి. తొలగించిన 65 లక్షల మంది వివరాలు ఆయా జిల్లాల వెబ్‌సైట్లలో ఉన్నాయి. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటుఉన్నా ఒకచోటే ఓటు వేయగలరు. రెండుచోట్ల వేయడం నేరం.

### సుప్రీం ఆదేశాలు 24 గంటల్లోనే అమలు

ప్రతి జిల్లాకు ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభించి, దాంట్లో ఎపిక్ నంబరుతో వెతికేలా సూచిక పెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో 24 గంటల్లోపే మేం దాన్ని అమలుచేశాం. ప్రతి జిల్లా వెబ్‌సైట్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ప్రాథమిక జాబితాను ఆగస్టు 1న ప్రతి రాజకీయపార్టీకీ అందించాం. సెప్టెంబరు ఒకటోతేదీ లోపు వచ్చే ఫిర్యాదుల ఆధారంగా అర్హులను చేర్చడానికి, అనర్హుల్ని తొలగించడానికి కచ్చితంగా ప్రయత్నిస్తాం. రాజ్యాంగం మాకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించడానికి ఓటర్ల పౌరసత్వాన్ని తనిఖీ చేస్తున్నాం.

### 20 ఏళ్లలో మృతులు 22 లక్షలు

సాధారణ ఓటర్ల జాబితా సవరణ జరిగినప్పుడు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వరు. 2003 తర్వాత జరిగిన సవరణల్లో మరణించినవారి పేర్లు తొలగించలేదు. ఇప్పుడు మృతులందరినీ ఒకేసారి జాబితా నుంచి తొలగించడంతో 22 లక్షలమంది చనిపోయినట్లు కనిపిస్తోంది. ఇవి గత 20 ఏళ్ల గణాంకాలు తప్పితే ఆరు నెలలవి కాదు.

### మెషీన్ రీడబుల్ జాబితా ఎందుకు ఇవ్వట్లేదంటే..

మెషీన్ రీడబుల్ ఓటరు జాబితా, సెర్చబుల్ ఓటరు జాబితా మధ్య తేడా ఉంటుంది. ఈసీ వెబ్‌సైట్‌లోని జాబితాలో ఓటరు గుర్తింపు సంఖ్యతో వివరాలు వెతికి, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మెషీన్ రీడబుల్ జాబితా వల్ల ఓటర్ల గోప్యత దెబ్బతినే అవకాశం ఉంటుందని సుప్రీంకోర్టు 2019లో చెప్పింది. ఈ జాబితా ఇస్తే ఒకరి పేర్లు, ఫొటోల స్థానంలో వేరొకరివి చేర్చి ఓటేసే వీల్లేకుండా చేసే పరిస్థితి ఉంటుంది.

### రాజ్యాంగాన్ని అవమానించడం కాదా?

ఏ అభ్యర్థికైనా తాను పోటీచేసిన ఎన్నికపై అభ్యంతరం, అనుమానాలుంటే 45 రోజుల్లోపు మాత్రమే హైకోర్టును ఆశ్రయించి ఎన్నికల పిటిషన్ దాఖలు చేయడానికి వీలుంటుంది. ఆ తర్వాత నిరాధార ఆరోపణలు చేయడం వెనుక ఉద్దేశమేంటి అన్నది ఓటర్లు, ప్రజలు పూర్తిగా అర్థం చేసుకోగలరు. కొందరు ఓటుచోరీ లాంటి తప్పు మాటలు ఉపయోగిస్తూ ప్రజలను మభ్యపెట్టడానికి విఫలయత్నం చేస్తున్నారు. ఇది రాజ్యాంగాన్ని అవమానించడం కాకపోతే ఇంకేంటి? లోక్‌సభ ఎన్నికల్లో కోటిమందికి పైగా ఉద్యోగులు, 10 లక్షల మంది బూత్ ఏజెంట్లు, 20 లక్షల మంది బీఎల్‌వోలు పనిచేస్తారు. ఈ పరిస్థితుల్లో ఓటుచోరీకి ఆస్కారం ఉంటుందా?

## భాజపాను అఫిడవిట్ అడగలేదేం

- మొదటి పేజి తరువాయి

తీవ్రతరం చేశారు. ఓటర్ల జాబితా ‘ప్రత్యేక సమగ్ర సవరణ’ (ఎస్ఐఆర్) పేరిట బిహార్‌లో ఓట్ల తొలగింపు, చేర్పుల వంటి కుట్రలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ‘ఇండియా’ కూటమి దీనికి అనుమతించబోదని, ఓటు అధికారాన్ని పేదల నుంచి దూరం కానివ్వబోమని తెలిపారు. “మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో ‘ఇండియా’ కూటమి సత్తా చాటింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మాదే విజయమనే అంచనాలు వెలువడ్డాయి. నాలుగు నెలల్లోనే కోటిమంది కొత్త ఓటర్లు వచ్చి చేరడంతో భాజపా కూటమి గెలిచింది. ఎక్కడైతే ఓట్లు పెరిగాయో అక్కడ కాషాయ పార్టీ గెలిచింది. భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఆర్ఎస్ఎస్, భాజపా ప్రయత్నిస్తున్నాయి. దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే ఈ యాత్రను ప్రారంభించా

### ఒత్తిడితోనే కులగణనకు మోదీ అంగీకారం

మోదీ సిసలైన కులగణనను చేయించరని నాకు తెలుసు. ఇండియా కూటమి మాత్రమే ఆ పని చేయగలదు. కేవలం ఒత్తిడితోనే ప్రధాని కులగణనను ప్రకటించారు.. అది కార్యరూపం దాల్చదు” అని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. ఔరంగాబాద్ సభలో రాహుల్ మాట్లాడుతూ ఆదివారం ఈసీ నిర్వహించిన మీడియా సమావేశాన్ని ప్రస్తావించారు. “ఈసీని నేను ఒక్కటే అడగాలనుకొంటున్నా. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీపై నిబంధనలను ప్రభుత్వం ఎందుకు మార్చింది? మీకు తెలుసా.. 2023లో చేసిన చట్టం ప్రకారం ఎన్నికల కమిషనర్లపై ఎటువంటి కేసును మనం పెట్టలేం. దేశంలోని ఏ కోర్టులోనూ వారిపై కేసు పెట్టకూడదు. ఓటుచోరీలో తమకు సహకరిస్తున్న ఈసీని ఆదుకునేందుకే నరేంద్ర మోదీ, అమిత్‌షా ఈ చట్టం తెచ్చారు. ఇంటి నుంచి బయటికి వెళ్లొద్దని డాక్టర్లు చెప్పినా వినకుండా నా కోసం సభకు వచ్చిన లాలూజీకి మనసారా ధన్యవాదాలు చెబుతున్నా” అని రాహుల్‌గాంధీ అన్నారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ నడిపిన జీపులో రాహుల్ గాంధీ నిలబడి ఉండగా, ఇతర మహాగఠ్బంధన్ నేతలు అందులో కూర్చొని సభకు వచ్చారు.

## ఉత్తమ ఏఈఓ గా పులిపలుపుల సాయి ఎన్నిక.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 17. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన పులిపలుపుల సాయి వలిగొండ మండలంలో వెల్వర్తి క్లస్టర్ గా వ్యవసాయ విస్తరణ అధికారి గా సేవల ను ప్రభుత్వం గుర్తించి పులిపలుపుల సాయికి ఉత్తమ ఏఈఓ గా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల పురస్కరించుకొని.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యఅతిథిగా హాజరై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కలెక్టర్ హనుమంతరావు చేతులమీదుగా ప్రశంస ఉత్తమ ఏఈఓగా అవార్డు అందుకున్నారు, ఏఈఓ సాయి మీడియాతో మాట్లాడుతూ,ఏఈఓలు ఏవో అధికారి,సాయికి అభినందనలు తెలిపినారు.

## టేకులసోమారం గ్రామ పంచాయతీ 5 ఏండ్ల ప్రగతి నివేదిక పుస్తకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే కుంభం.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 17. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని టేకులసోమారం గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పుస్తకాలను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు చేతుల మీదుగా శనివారం హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టేకులసోమారం గ్రామాన్ని మాజీ ఎమ్మెల్యే సహకరించకున్నా తన సొంత నిధులతో అన్నిరకాల అభివృద్ధి చేశారని చేగూరి మల్లేశం గారిని అభినందించారు. గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. మనది ప్రజా ప్రభుత్వం అని అన్నివర్గాల వారికి ప్రతి పథకం అందేలా కిందిస్థాయిలో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 17,ఈ నెల 21న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి రానున్నందున జిల్లా అధికారులందరూ అట్టి కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు పరిచినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కావున ప్రజలెవరూ ఐడి ఓసి కార్యాలయమునకు రావద్దు అని కోరారు.

## “రెడ్” డేంజర్ జోన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఆగస్టు 17, రాష్ట్రంలో భారీ వర్షాల ప్రభావం వలన రెడ్ డేంజర్ జోన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉన్నందున అలాగే భద్రాచలం గోదావరి గంట గంటకు పెరుగుతున్నందున ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలోని గోదావరి వరదల ముంపునకు గురి అయ్యే గిరిజన గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గోదావరి వరదలు ఎక్కువ శాతం ముంపునకు గురి అయ్యే మండలాలు దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, మణుగూరు, గుండాల, కామేపల్లి లోని గిరిజన గ్రామాలలో చెక్ డ్యాములు, చెరువులు, వాగులలో వర్షపు నీరు ఎక్కువగా చేరి పొంగుచున్నందున గిరిజన రైతులు ఎవరు సాహసం చేసి వాగులు దాటి తమ పొలాలకు వెళ్లకూడదని అలాగే విద్యుత్ స్తంభాలను కూడా తాకకూడదని అన్నారు. వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలలో ఉన్న ఆశ్రమ పాఠశాల పిల్లలు ఎవరు పాఠశాల దాటి బయటకు వెళ్లకుండా సంబంధిత హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల లో విషపూరితమైన క్రిమి కీటకాలు పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉన్నందున రాత్రిపూట ఎవరు బయటకు రాకుండా చూడాలని అన్నారు.పిల్లలు ఎవరు నీటితో ప్రవహిస్తున్న వాగులు, చెక్ డ్యాములు సరదాగా చూడడానికి వెళుతూ ఉంటారని వారిని వెళ్లకుండా చూడాలని అన్నారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదాలు కానీ వరదలు గ్రామాలలో పెరుగుతూ ఉంటే సంబంధిత

ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు: కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం ( పాల్వంచ), 08744-241950

93929 19743 (వాట్సప్),ఐటీడీఏ భద్రాచలం కంట్రోల్ రూమ్ నెంబర్ 799 52 68 352

సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం 08743- 232444

93479 10737 (వాట్సప్) నంబర్లకు ఫోన్ ద్వారా తెలియచేయాలని ఆయన కోరారు.

# పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి ముప్పు.

- పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రనిదే.
- పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలం ఇవ్వాలి.
- మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు.
- పత్రికా సమావేశంలో రాజ్యసభ సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్) ఆగస్టు 17, పోలవరం ప్రాజెక్ట్ కారణంగా గోదావరి నదీ ప్రవాహం వెనక్కి రావటం వల్ల భద్రాచల పట్టణమే కాక పరిసర గ్రామాలకు ముప్పు మరింత పెరిగిందని సిపిఎం రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్ తెలిపారు. గోదావరి వరదలు ప్రతి ఏటా భద్రాచల పట్టణాన్ని ముంచెత్తుతున్నాయని పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో రాగానే ఈ వరదల తీవ్రత పెరగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం కాఫర్ డ్యాం వల్ల ప్రజలు ఇప్పటికే గృహ నష్టాలు, జీవనోపాధి తో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. పోలవరం వల్ల ఉత్పన్నమయ్యే బ్యాక్ వాటర్ ముంపు పట్టణ అభివృద్ధికి అడ్డంకి మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమస్యను కేంద్రం అత్యవసరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో భద్రాచలానికి తిరుగులేని నష్టం సంభవిస్తుందని ఆయన అన్నారు. చారిత్రిక నేపథ్యం గల భద్రాచలం శ్రీరాముని దేవాలయం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత విడాలని అన్నారు.

**పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్రానిదే....**

పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌గా కేంద్రం స్వయంగా గుర్తించినందున దాని ప్రభావం వల్ల కలిగే ప్రతి సమస్యకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బ్రిటాస్ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ముంపు ప్రాంతాలు పెరుగుతున్నాయి. కాని పునరావాసం ఇంకా పూర్తికాలేదు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యత నుంచి తప్పించుకోవడం కేంద్రానికి సాధ్యం కాదు అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని గుర్తు చేశారు. ప్రాజెక్ట్ వ్యయ భారం పునరావాసం పరిహారం చెల్లింపులు రక్షణ గోడల నిర్మాణం అన్నీ కేంద్రం తీసుకోవాల్సిన చర్యలని బ్రిటాస్ స్పష్టం చేశారు.

**పరిపాలనా సౌలభ్యం కోసం ఐదు గ్రామ పంచాయతీలు భద్రాచలానికి ఇవ్వాలి....**

భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఇప్పటికీ వేరే మండలాల్లో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్రిటాస్ అన్నారు. రోజువారీ పనులు విద్య, వైద్యం, రవాణా వంటి అంశాల కోసం ఈ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే ఆధార పడుతున్నప్పటికీ పరిపాలనా పరంగా వెనుకబడి పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గ్రామాల విలీనం ద్వారా అభివృద్ధి తో పాటు, ప్రభుత్వ పథకాలు చేరుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే 5 సెకండ్లలో ఐదు గ్రామ పంచాయతీలు తెలంగాణలో కలపవచ్చని అన్నారు. అలాగే పట్టణ విస్తరణ సహజంగా జరుగుతూ భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించు కోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన గట్టిగా కోరారు.

**స్వాతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ ను పొగడడం ప్రధాని బాధ్యత రాహిత్యం....**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన సందర్భమని అలాంటి వేదికపై ప్రధానమంత్రి ఒక్క సంస్థను మాత్రమే పొగడటం దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని బ్రిటాస్ విమర్శించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు రైతు కూలీలు విద్యార్థులు మహిళలు అందరూ ప్రాణత్యాగాలు చేశారు. అనేక విప్లవకారులు ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. అలాంటి సందర్భంలో కేవలం ఆర్ఎస్ఎస్‌ను మాత్రమే ప్రస్తావించడం చరిత్రను వక్రీకరించడం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని స్వాతంత్ర దినోత్సవ వేదికపై ఇచ్చే ప్రతి మాట దేశానికి మార్గదర్శకం కావాలని కానీ అందుకు భిన్నంగా స్వాతంత్రోద్యమంతో ఏమాత్రం సంబంధంలేని, బ్రిటిష్ వారికి లొంగిపోయి క్షమాపణలు కోరిన ఆర్ఎస్ఎస్ ను గొప్ప సంస్థగా పొగడడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బ్రిటాస్ స్పష్టం చేశారు.

**మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు...**

భారత అమెరికా వాణిజ్య సంబంధాలపై మాట్లాడిన బ్రిటాస్ ప్రధాని మోడీపై ఎద్దేవా చేశారు. మోడీ ట్రంప్‌తో స్నేహం పెంచుకున్నానని చెబితే ఆ స్నేహం దేశ ప్రయోజనాలకు ఉపయోగ పడకపోతే దాని అర్థం ఏమిటి ఇప్పటికీ అమెరికా భారత ఉత్పత్తుల పై అధిక సుంకాలు వేస్తోంది. రైతులు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు దీని వల్ల ఇబ్బందులు పడుతున్నాయి. నిజమైన స్నేహం ఉంటే ఈ సుంకాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి. కానీ మోడీ ట్రంప్ సంబంధం మాటలకే పరిమితమైందని అది ప్రజలకు లాభం చేకూరలేదని స్పష్టమవుతోంది అని బ్రిటాస్ వ్యాఖ్యానించారు. పోలవరం బ్యాక్ వాటర్ నుంచి భద్రాచలం రక్షణ, పునరావాస సమస్య, గ్రామాల విలీనం, స్వాతంత్ర దినోత్సవం బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు ఇలా పలు అంశాలపై జాన్ బ్రిటాస్ సమగ్రంగా స్పందించారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. “ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాస్వామ్యం పై నమ్మకం దెబ్బతింటుంది. అందువల్ల కేంద్రం బాధ్యతగా ముందుకు రావాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎం.బి నర్సారెడ్డి పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ కృష్ణ బండారు శరత్ బాబు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## మాల మహానాడు ఆధ్వర్యంలో బియ్యం అందజేత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / బూర్గంపాడు ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామానికి చెందిన నల్ల అశోక్ తల్లి నల్ల సుజాత ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి రవివర్మ ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా పిల్లి రవివర్మ మాల మహానాడు ఆధ్వర్యంలో తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యం బ్యాగులను కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎడ్ల రాంబాబు, పొన్నాల శ్రీనాథ్, సొందే గోవింద్ మాజీ ఉపసర్పంచ్, తుమ్మకొమ్మ రాము, మేడి బాలకృష్ణ, ఎస్.కె. యాకోబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రానున్న రోజుల్లో మాల మహానాడు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పిల్లి రవివర్మ తెలిపారు. తనకు సహకరించి ముందుండి నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కృష్ణ సాగర్ ఊరు పెద్దమనిషి ఇగ్రి మోష, ఎడ్ల ఉప్పలయ్య, ఉసిల్ల రాజేష్, సల్వాది యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, చెరుకూరి శేఖర్ బాబు పర్యవేక్షించినారు.

**దేవాలయ పున:నిర్మాణమునకు విరాళములు**



శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో త్వరలో చేపట్టబోయే పున: నిర్మాణములకు పాల్వంచ, అయ్యప్పనగర్కు చెందిన అమ్మవారి భక్తులు కౌశిక్ ముదల్కర్ గారు రూ.5,116/- లను మరియు పాల్వంచ శ్రీనగర్ కాలనీకి చెందిన శ్రీ బుడగం మోహన్, భర్గవి రూ.10,116/- లను విరాళముగా అందచేసినారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందచేసినారు.

పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించ బడినవని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## తనపై అభిమానం చూపిస్తున్న అందరికి అండగా వుంటా.

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 17,తనపై నమ్మకం వుంచి, అభిమానం చూపిస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికి అండగా వుంటానని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు.

కొత్వాల జన్మదినం సందర్భంగా శనివారం అర్ధరాత్రి వరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ మరియు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు శుభకాంక్షలు తెలిపారులి. ఆయనను శాలువాలు, బొకేలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి అభిమానం చాటారు. కొత్వాల ను పూలమాలలతో ముంచెత్తారు. మహిళలు నుదుట బొట్టు పెట్టి, మంగళహారతులు పట్టారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ఆశీస్సులతోనే తానూ గత 20 సంవత్సరాలుగా పాల్వంచ సొసైటీ అధ్యక్షునిగా, ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల డి సి ఎం ఎస్ అధ్యక్షునిగా, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ గా ఎదిగానన్నారు. ప్రజలు, రైతాంగం తనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయనని, ఎల్లప్పుడూ వారికి చేదోడు వాదోడుగా వుంటానని కొత్వాల అన్నారు.

కొత్వాలకు శుభాకాంక్షలు తెలిపిన సాబీర్ పాషా

కొత్వాల జన్మదినం సందర్భంగా శనివారం రాత్రి సీ పి ఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా, డాక్టర్ నాగరాజులి శాలువా కప్పి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, ప్రజలు వందలాది మంది పాల్గొని, కొత్వాల కు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.

## గౌడ సోదరుల అభివృద్ధికి ఎల్లప్పుడూ నా వంతు కృషి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 17

సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకొని సోమవారం షాద్ నగర్ పట్టణం లోని పాపన్న గౌడ్ చౌరస్తాలో జరిగే జరిగే కార్యక్రమానికి విచ్చేయాలని సర్దార్ పాపన్న గౌడ్ యువజన సంఘం సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ సోదరులు అభివృద్ధికి నా వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.అలాగే షాద్ నగర్ లో గౌడ కమ్యూనిటీ భవనానికి సంబంధించి కూడా మరికొన్ని రోజులలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఒక మంచి నిర్ణయం తీసుకుందామని హామీ ఇచ్చారు.రేపు జరిగే ఈ కార్యక్రమానికి బహుజన సోదరులు అందరూ హాజరై విజయవంతం చేయాలని శ్రీకాంత్ గౌడ్ కోరారు.అనంతరం పాపన్న గౌడ్ యువజన సంఘం సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాపన్న గౌడ్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, భాను చందర్ గౌడ్,



అభిలాష్ గౌడ్, బయికాడి రాజేందర్ గౌడ్,భాగం మధుసూదన్ గౌడ్, ప్రవీన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కె హెచ్ ఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

ఆత్మకూర్(%ఎ%):- ఈరోజు మోదీ బావి గూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బుషిపాక పద్మ కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ పరామర్శించి ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారి ఆశీస్సులతో కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో రూ 5000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెకుల శ్రీహరి మండల నాయకులు బబ్బురి రమేష్ యూత్ అధ్యక్షులు బత్తిని వెంకటేష్, బీసు యాకు, వంగాల సుధాకర్, బబ్బుర్ నరసింహ, కట్టెకోల వెంకన్న, బుషిపాక రాములు, బబ్బూరి బందయ్య, బబ్బురి పక్కిరు, కోలా నరసయ్య తదితరులు పాల్గొన్నారు









# ముత్యాలమ్మ అమ్మవారికి బోనం ఎత్తిన లింగరాజు పల్లి గ్రామ ప్రజలు.

సి కే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 17.

యాదాద్రి భువనగిరి జిల్లా వడిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో గ్రామ దేవతల ముత్యాలమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 69 సం,రం ల ఘన చరిత్ర కలిగిన ఏకైక సంఘం ఏపీయుడబ్లుజే.

- ఎమ్మిగనూరు లో ఘనంగా ఏపీయుడబ్లుజే ఆవిర్భావ దినోత్సవం
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు బ్రెడ్లు పంపిణీ

ఎమ్మిగనూరు టౌన్, సి కె న్యూస్ ఆగస్టు 17,ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్లుజే) 69 వ ఆవిర్భావ దినోత్సవం ను ఎమ్మిగనూరు లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక సోమప్ప సర్కిల్ లో ఏపీయుడబ్లుజె జెండాను గౌరవ అధ్యక్షుడు వడ్డే బజారప్ప ఆవిష్కరించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పళ్ళు ,బ్రెడ్లు ,జ్యూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్లుజే తాలూకా అధ్యక్షులు శ్రీనివాస నాయుడు,పట్టణ అధ్యక్షుడు జిబి పరమేశ్వర మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు గత 68 ఏళ్ళుగా కృషి చేస్తున్నది కేవలం ఒక్క ఏపీయుడబ్లుజె మాత్రమే. దేశంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్( ఐజెయు) కు అనుబంధంగా రాష్ట్రంలో ఏపీయుడబ్లుజె ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉస్మాన్, గోవింద రాజులు, ఏపీయుడబ్లు జే తాలూకా కార్యదర్శి చిన్నఆకుల నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే దేవేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు



జలవాడి బాషా, సహాయ కార్యదర్శి నూర్ అహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీ రామకృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న , బాబురాజు తో పాటు నాయకులు మాగ్బుల్, ఆవుల శ్రీనివాసులు ,శివ, అశోక్, గొల్ల రవి కుమార్, తిరుమల వెంకటేష్,అనిల్,వెంకటేష్, హరి, ఎల్లయ్య ఆచారి,బాలాజీ, ఎం రాజు, సి ఈరన్న, వీరయ్య,లక్ష్మన్న, ప్రసాద్, రవీంద్ర రెడ్డి, బనవాసి ఈరన్న, రహ్మాన్, సునీల్ కుమార్, రంగన్న, మహానంది పాల్గొన్నారు.

# వీరు నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



గూడూరు సి కె న్యూస్ గూడూరు మండల కేంద్రం రాములు తండా గ్రామంలో మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా భర్త నూనావత్ వీరు నాయక్ కొద్ది రోజుల క్రితం మరణించగా తొమ్మిదవ రోజు కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి వారితోపాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న కోరే కుమారస్వామి బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ మాజీ సర్పంచ్ కట్ల విష్ణు భవాని ఆవుల అశోక్ హెచ్ శివ గోపగాని యాదగిరి ఎండి ఖదీర్ సొసైటీ డైరెక్టర్ కత్తి కృష్ణ రమేష్ వాంకుడోత్ చందులాల్ యువ నాయకులు మూడు మహేష్ దొమ సతీష్ బండారి యుగంధర్ గొడుగు మునేష్ ఓర్సు ధర్మేందర్ శీను తదితరులు పాల్గొన్నారు

# మార్వాడీల జోలికి వెళ్తే ఖబర్దార్

- రోహింగ్యాల గురించి మాట్లాడే దమ్ము ఉందా
- మార్వాడీలు ఈ దేశ పౌరులే
- భారత దేశం లో ఎక్కడైనా నివసించే హక్కు మార్వాడీలకు ఉంది
- కోమటోళ్ళు సామాజిక స్మగ్లర్లు అన్న వల్లే ఈ రోజు మార్వాడీ గో బ్యాక్ అనడం హాస్యాస్పదం
- బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్

సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 17:ఈ మద్యకాలంలో ఇద్దరు మనుషుల మధ్యన జరిగిన గొడవని రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించి మార్వాడీ గొ బ్యాక్ అనీ హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చే ప్రయత్నం జరుగుతుంది అని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటివి తెలంగాణ కే కాదు దేశానికి కూడా మంచిది కాదు అని ,మార్వాడీలు తెలంగాణ సమాజంలో భాగంగా కలిసి పోయారు రాజ్యాంగం ప్రకారం ఈ దేశ పౌరులు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు అలాగే నచ్చిన వ్యాపారం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఈరోజు కొత్తగా మార్వాడి గో బ్యాక్ అనే నినాదం తెలంగాణ సమాజానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఉంది కొంత మంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్యలో గొడవలు పెట్టి హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చి పైశాచిక ఆనందం పొందాలని ఇదంతా చేస్తున్నారు. కోమటోళ్లు సామాజిక స్మగ్లర్లు అని మాట్లాడి పుస్తకాలు రాసిన వల్లే ఈరోజు మార్వాడీలను నిందిస్తూ వాళ్లని చెడుగా చూసే ప్రయత్నం చేస్తున్నారు అసలు ఇద్దరు వ్యక్తుల మధ్యలో జరిగిన గొడవని అంతటితో వదిలేయకుండా సమాజంలో అల్లా కల్లోలమ్ సృష్టిస్తున్నారు,తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర గుజరాత్ అలాగే రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అక్కడ వ్యాపారాలు చేసుకోవడం లేదా అదే కూలి పనులు చేసుకోవటం లేదా అదే విధంగా మార్వాడిలు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే తప్పేంటి అదే హిందూ సమాజం కులవృత్తులుగా భావించే మంగలి, ఆరెకటిక, చొప్పుల వ్యాపారం,వంటివృత్తులకు ఈరోజు అదే బంగ్లాదేశ్ నుంచి మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యాలు చేసుకోవడం లేదా వాళ్లను ఎదురించే దమ్ము మీకు ఉందా?

హిందూ సమాజం లో ఈ రకం గా వివక్షని సృష్టిస్తున్న వాళ్లను వదిలబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం.




# మారెళ్ళ సర్వీన్ కృష్ణ ను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తల్లాడ, ఆగష్టు 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్: మారెళ్ళ వెంకటయ్య-మనీ దంపతుల మనవడు మారెళ్ళ వంశీ రష్మిత దంపతుల కుమారుడు సర్వేన్ కృష్ణ అన్న ప్రశ్న వేడుక ఆదివారం గార్ల ఒడ్డు సాయి టాగూర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ రావు, మారెళ్ళ లక్ష్మణరావు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయల రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు లచ్చిరెడ్డి, మల్లిడి వెంకటయ్య , నున్న సాందీపులు, తల్లాడ, కల్లూరు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కానుకగా పట్టు వస్త్రాలు - ఆప్యాయతగా ఆశీస్సులు



సి కె న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వరుస శుభకార్యాల్లో పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు.

కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఆదిత్య ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం, గంగమ్మతల్లి ఆలయంలో బోనాల జాతరలో పాల్గొని భక్తులతో కలిసిపోయారు. అనంతరం మల్లేపల్లిలోని బీఆర్కే ఫంక్షన్ హాల్లో పురం ఉపేందర్ కుమారుని వివాహం, నేలకొండపల్లి ఏఎంసీ మార్కెట్ యార్డులో చిలకల రాములు కుమారుని వివాహం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరుసగా జరిగిన పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, రిసెప్షన్లకు హాజరై ఆశీర్వచనాలు అందించారు.

వెంకటగిరిక్రాస్ రోడ్‌లోని శ్రీహర్ష కన్వెన్షన్, నాయుడుపేట పీవీఆర్ గార్డెన్స్, రెడ్డిపల్లి ఏఆర్ గార్డెన్స్, సత్యనారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లలో జరిగిన వివాహ వేడుకల్లో పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు.

ఖమ్మం నగరంలోని రామన్నపేట, ఉషాహరి కన్వెన్షన్, సిటీ సెంట్రల్ కన్వెన్షన్, ఎస్ఆర్ కన్వెన్షన్, పుట్టకోటతో పాటు అనేక ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాల్లోనూ పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు మనమరాళ్ల ఓణీల అలంకరణ వేడుకలోనూ మమేకమయ్యారు. ప్రతీ చోటా పట్టు వస్త్రాలను కానుకగా అందజేస్తూ.. ఆత్మీయత నిండిన ఆశీస్సులను మంత్రి పొంగులేటి వారికి అందించారు.

## చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించిన కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యదర్శి



**గూడూరు : సి కే న్యూస్** గూడూరు మండల కేంద్రంలోని రాములు తండా గ్రామంలో మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా భర్త నూనావత్ వీరు నాయక్ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ వారితో పాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్ ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఓర్సు రాజేందర్ బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్ గూడూరు టౌన్ కార్యదర్శి సుర శ్రీను మండల కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి సునీల్ లైన్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మాన్సింగ్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్ మండల కాంగ్రెస్ నాయకులు మటన్ కుమార్ తంగళ్ళపల్లి కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో 1100 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశాము

మండల వ్యవసాయ శాఖ అధికారి



**గూడూరు సి కే న్యూస్** గూడూరు మండలంలో ఇప్పటి వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ఆగ్రోస్ సెంటర్ మరియు ప్రైవేట్ షాపులకు మొత్తం కలిపి 1100 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగింది రైతులకు సరిపడ యూరియా తెప్పించడం కోసం అన్ని రకాలుగా కృషి చేస్తున్నమని అలాగే రైతులు యూరియా వాడకంను తగ్గించి నానో యూరియా ను వాడుకోవాలి నానో యూరియా కూడ బాగానే పని చేస్తుంది అని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ తెలిపారు

## మాజీ కార్మిక నాయకుడు రంగన్న మృతి



**ఎమ్మిగనూరు, సి కే న్యూస్ ఆగస్టు 17,**ఎమ్మిగనూరు పట్టణంలోని ఉప్పర ఉప్పర గేరీ లో నివాసం ఉంటున్న మాజీ కార్మిక సంఘం నాయకులు , ఏఐటియుసి తాలూకా మాజీ కాస్తొదర్శి, రియల్ ఎస్టేట్ ఏజెంట్ బోయ బెండకాయ రంగన్న (65) గుండెపోటు తో మృతి చెందారు. ఆదివారం సాయంకాలం చిత్తూరు జిల్లా తిరుపతి లో ఓ ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ కోలుకోలేక మరణించాడు.ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన గడిగె లింగప్ప కుమార్తె వివాహానికి ఆగస్టు 12 వ తేదీన ఎమ్మిగనూరు నుండి తిరుపతి కు వెళ్ళారు.తిరుపతి లో రంగన్న గుండెపోటు కు గురి అయ్యాడు. 6 రోజులు గా చికిత్స పొందారు. గుండె ఆపరేషన్ కూడా జరిగింది. అయినప్పటికీ కోలుకోలేక తుది శ్వాస విడిచారు. నేడు ఎమ్మిగనూరు లో అంత్యక్రియలు జరుగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.రంగన్న ప్రస్తుతం రియల్ ఎస్టేట్ ఎజెంట్ గా పని చేసేవాడు. గత 20 ఏళ్ల క్రితం సీపీఐ పార్టీ లో చురుగుగా పని చేశాడు.రంగన్న కు బార్య తో 3 కుమారులు,ఒక కూతురు ఉన్నారు.

# మంగళపల్లిలో అక్రమకట్టడాలకు అంతే లేదా..??

- ఆదిభట్ల మున్సిపాలిటీ లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఉన్నట్టా లేనట్టా,?
- చూసి చూడనట్టుగా వదిలేస్తున్నా మున్సిపల్ అధికారులు..



**ఆదిభట్ల, ఆగస్టు 17, సి కే న్యూస్** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ మంగళపల్లి విలేజ్ పోయే రోడ్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా, అనుమతులకు మించి జి౦4 పెంట్ హౌస్ అక్రమ నిర్మాణం జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. అక్రమ నిర్మాణదారుల వద్ద ఫ్లోర్ కో రేటులాగా మాట్లాడుకుని కాసుల కక్కుర్తి పడుతూ ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణలపై క్రింది స్థాయి సిబ్బంది సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన్నా ప్రయోజనం లేదు పలు పత్రికల్లో వార్త కథనాలు వచ్చినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదంటే ఏ స్థాయిలో ముడుపులు ముట్టయో ఇట్టే అర్ధమవుతుంది.గత కొన్ని నెలలుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు అని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణదారులతో చేతులు కలుపుతూ కింది స్థాయి సిబ్బంది నామ మాత్రపు నోటీసులు జారీ చేస్తూ అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్నారు. దీనితో అక్రమ నిర్మాణ దారులు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకువాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పోస్ట్ రెడ్ బాక్స్ లేదు ఇక



**హనుమకొండ జిల్లా సి కే న్యూస్** :2025, సెప్టెంబర్ 1 నుంచి లెటర్స్ రెడ్ బాక్స్ ఉండదన్న వార్త తెలిశాక కలిగిన దుఃఖం...

సెలవు.. ఇక సెలవు అంటున్న ఉత్తరాల ఎర్ర డబ్బా దశాబ్దాలుగా నిస్వార్థంగా నిశ్శబ్దంగా నిశ్చలంగా విశ్వసనీయంగా సేవలు అందించిన భావోద్వేగాల నేస్తం ఇక కనిపించదు. మన ముత్తాతలు, తాతలు, నాన్నల కాలం నాటినుంచి మన ఇళ్లకు దగ్గరలోనో, వీధి చివర్ల లోనో,పోస్ట్ ఆఫీస్ దగ్గర అభిమానం తో ఎదురు చూసిన నెచ్చెలి. ప్రేమలు ఆత్మీయత తో కూడిన వార్తలు మోసుకొస్తూ, తీసుకు వెళ్తూ సంధాన కర్తగా, సేవలు అందించిన స్నేహశీలి . ఆశల కబుర్లు మోసుకు వచ్చి మనస్సుల్లో సంతోషాల పంచిన మిత్రుడు నేను ఇక కనిపించను అంటే ఎలా ఉంటుందో ఊహించటం కష్టం . అది తెలియని ,చెప్పలేని బాధ.

ఒకటా, రెండా చెప్పటానికి.

సుదూర తీరాలలో ఉన్న బంధువులు, మిత్రులకు మన ఇంటిల్లిపాది విషయాలను మోసుకు వెళ్ళింది.అలాగే తీసుకు వచ్చింది. శుభ వార్తలు, పెళ్లి శుభా లేఖలు, పరీక్షా ఫలితాలు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగం వచ్చిందనే తియ్యని కబురు ఇలా ఎన్నో మోసిన సమ్మోహన పెట్ట ..ఎర్ర డబ్బా..కాదు కాదు..మన జీవనం కు లింకు లంకె కదా...ప్రేమికులకు హృదయ స్పందన... సరిహద్దు సైనికులకు తమ వారి నుంచి వచ్చే ఒక శ్వాస అయింది కదా. అప్పుడప్పుడు కన్నీటి వార్తలను కూడా దిగమింగి చేర్చింది. ఒక్కసారి చేతి ముని వేళ్ళతో తనలో జార విడిచిన తరువాత , తిరుగు సమాధానం వచ్చే వరకు వేచి చూడని వారు ఉండరు కదా

బాబూ వీధి మూలన ఉన్న డబ్బాలో ఈ ఉత్తరం కాస్త వేసి రామ్మా ..అల్లుడు దగ్గర నుంచి ఉత్తరం ఏమైనా వచ్చిందా...అబ్బాయి ఏమన్నా ఉత్తరం రాశాడా..ఈ మాటలు పాత సినిమాల్లో నే వినిపిస్తాయి.కనిపిస్తాయి. అంతే కదా.

ఇక ఆకాశవాణి, దూరదర్శన్, దిన, వార పత్రికలు అన్నీ తమ శ్రోతలు, ప్రేక్షకులు, పాఠకులకు కూడా జాబులు.. జవాబులు కార్యక్రమాలు,, శ్రోతల ఉత్తరాలు వంటి శీర్షికలు కు పేర్లు మార్చుకోక తప్పదు మరి

కాలం మారి కార్డు, ఇన్లాండ్ లెటర్ ,కవర్ అన్నీ మాయం. ఇవి లేక పోతే ఇక అవి వేసే ఎర్ర డబ్బా అవసరం పోయింది. అంతే ఇప్పుడు ఈ డబ్బా మాయం. మనము మరచి పోవటం కష్టమే. ఎందుకంటే ఇది మన హృదయ స్పందన గా ఉండేది కదా...లోహపు పెట్టే కానీ మనిషి తనం నింపుకున్నది. పైగా అందరి కష్టసుఖాలు, సంతోషాలు , అభిప్రాయాలు అత్యంత గోప్యంగా మోసిన పెట్టె . మామూలిది కాదు.. కవుల కలాల్లో , సినిమాల్లో , సాహిత్యం లో భాగమైంది కదా. ఇక అన్నీ పోస్ట్ చేయని ఉత్తరాలే . జీవన ప్రయాణం లో భాగమైన పెట్టే కదా...ఎలా మరచి పోగలం..సాధ్యమా.. సెప్టెంబర్ ఒకటి నుంచి కంటికి కనిపించక పోవచ్చు కానీ మన తరం జీవించి నంతా కాలం మన హృదయాల్లో మాత్రం పదిలం కదా.

ఏ సృజన శీలి సృష్టించా రో తెలియదు కానీ...చుక్క నీరు లోపలికి పోదు. గాలివాన కదపలేదు. కుంభవృష్టి అయినా, జోరు వర్షం అయినా , ముసురు పట్టినా, కొద్దిచెమ్మ కూడా తగల నివ్వదు. తల్లి సంక న చంటిపిల్లలు ను పెట్టుకుని కాపాడినట్లు చూస్తుంది. గాలికి బెదరదు.ఎగరదు. దానిలో కార్డు, ఇన్లాండ్ లెటర్, కవర్ వేయటం ఒక సరదా. వాటిని తీస్తున్నప్పుడు చూడటం అదో సరదా.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం.



**దేవనకొండ ఆగస్టు 17 సి కే న్యూస్** మండల పరిధిలోని స్థానిక బీసీ కాలనీ నందు టిడిపి కార్యకర్త పూడు కేశన్న (60) అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, బండ్లయ్య,మస్తాన్, సుభాన్, రాముడు వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు పొలంలో నిల్చున్న నీటిని బయటకు పంపాలి...ఏ డి ఏ ఎస్ ఎండి.



**ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ ఆగస్టు 17,**ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు ఎరువుల యాజమాన్యం లో భాగంగా రైతులు కొన్ని మెళు కువలు పాటించాలని ఆదివారం ఎమ్మిగనూరు ఏ డి ఏ ఖాద్రి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు పొలంలో నిల్చున్న నీటిని తప్పకుండ బయటకు పంపాలని తెలిపారు. అలాగే యూరియా బదులుగా నానో యూరియా, 13:0:45 ను గాని లేదా 19:19:19 ని గాని పిచికారీ చేసుకోవాలని సూచించారు..పత్తిలో గులాబీ రంగు పురుగు కోసం రైతులు లింగాకర్షక బుట్టలు అమర్చుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల నుండి సలహాలు, సూచనలను రైతులు తీసుకోవాలని తెలిపారు.

## గురుజాల గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చార్లెస్ ని పరామర్శించిన...

ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.



**సి కే న్యూస్** నందవరం మండలం గురుజాల గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చార్లెస్ ఇటీవల గుండెకు సంబంధిత చికిత్సను చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల కన్వీనర్ ఖాసిం వలి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ విన్నర్ ఇంటి పై బుల్లెట్ల వర్షం... కారణం చెప్పిన నిందితులు!



ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ హిందీ విన్నర్ ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. ఆదివారం (ఆగస్టు 17) తెల్లవారుజామున బైక్ లపై వచ్చిన దుండగులు గురుగ్రామ్ లోని సెక్టార్ 56లోని ఎల్విష్ ఇంటిపై దాదాపు 24 రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ సమయంలో కాల్పులకు పాల్పడింది తామేనంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది.అవును... ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. అయితే కాల్పుల జరిగిన సమయంలో ఎల్విష్ ఇంట్లో లేడు. కాల్పుల సంఘటన ఆదివారం ఉదయం 5:30 నుంచి 6 గంటల మధ్య జరిగింది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఇందులోభాగంగా... గురుగ్రామ్ లోని ఎల్విష్ ఇంటికి ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించారు. ప్రాథమిక దర్యాప్తులో ఎల్విష్ ను బెదిరించడానికి కాల్పులు జరిగి ఉండవచ్చని తేలిందని సమాచారం. మరోవైపు ఎల్విష్ ఇంటి చుట్టూ ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ సమయంలో ఈ దాడులకు పాల్పడింది ఎవరో చెబుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది! ఇందులో భాగంగా... ఎల్విష్ యాదవ్ ఇంట్లో కాల్పులు జరిపింది విదేశాల్లో ఉన్న ఇద్దరు గ్యాంగ్ స్టర్లు హిమాన్షు భావు, నీరజ్ ఫరీద్ పురియా అని సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పేర్కొంది.ఈ సమయంలో రెండు తుపాకులతో పాటు "2020 నుండి భావు గ్యాంగ్" అనే టెక్ట్స్ ఉన్న ఈ పోస్ట్ లో, అక్రమ బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహిస్తున్నందున యూట్యూబర్ ఇంటిపై దాడి జరిగిందని పేర్కొంది. సోషల్ మీడియాలో అతడి లాంటి చీడపురుగులకు ఇదొక హెచ్చరిక అని, ఈ యాప్స్ ప్రమోట్ చేస్తే ఏ క్షణమైనా బుల్లెట్ దిగొచ్చని హెచ్చరిక జారీ చేసింది!

## మన అనుకుంటే ముంచేశారే.. ఎన్నికల కమిషన్ పై వైసీపీ రుసరుస

ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై వైసీపీ తీవ్ర తర్జనభర్జన పడుతోంది. తమ పెట్టని కోటలకు భీటలు వారడం, ప్రధానంగా ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లభించకపోవడంతో ఘోర ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చిందని వైసీపీ భావిస్తోందని అంటున్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్నికల కమిషన్ వాటిని అడ్డుకుంటుందని, పోలింగు రోజు తమకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వైసీపీ ఆశించిందని చెబుతున్నారు. అయితే వైసీపీ ఆలోచనలను పూర్తి విరుద్ధంగా పరిస్థితులు నెలకొనడంతో ఘోర ఓటమి ఎదురైందని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ ఘోర ఓటమికి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు ఒక కారణమైతే ఎన్నికల కమిషన్ నుంచి ఆశించిన సాయం అందలేదని రగిలిపోతున్నారు. తాము కోరి తెచ్చుకున్న కమిషన్ ఇలా వ్యవహరించడమేంటని అంతర్గతంగా కుమిలిపోతున్నారని అంటున్నారు.

ప్రస్తుతం ఏపీ ఎన్నికల కమిషనర్ గా నీలం సాహ్ని వ్యవహరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నీలం సాహ్ని రిటైర్ అయ్యాక ఎన్నికల కమిషనర్ అయ్యారు. అంతవరకు ఉన్న ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ తో వైసీపీ తీవ్రంగా విసిగిపోవడంతో తాము చెప్పినట్లు పనిచేసే అధికారి కమిషన్ గా ఉండాలని కోరుకుందని నీలం సాహ్నిని నియమించారని అంటున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తాము చెప్పినట్లు విన్న కమిషన్ ఇప్పుడు ఆ స్థాయిలో సహకరించడం లేదని వైసీసీ నేతలు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలను ఉదాహరణగా చెబుతున్నారు. ఈ రెండు స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని తాము ఆధారాలతో ఫిర్యాదు చేసినా కమిషన్ పట్టించుకోలేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కమిషన్ చేష్టలుడిగి చూడటం వల్ల అధికార పార్టీ నేతలు మరింతగా రెచ్చిపోయారని వైసీపీ నేతలు రగిలిపోతున్నారు. తాము ఏరికోరి తెచ్చుకున్న ఎన్నికల కమిషన్ ఇలా వ్యవహరిస్తారని అనుకోలేదని గుంటూరు జిల్లాకు చెందిన ఓ నేత బహిరంగ వ్యాఖ్యలు చేయడం విశేషంగా చెబుతున్నారు.తాము ఒకటి ఆశిస్తే, అందుకు విరుద్ధంగా పరిస్థితులు మారిపోవడం, ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లేకపోవడంతో చట్టబద్ధంగా పోరాడాలని వైసీపీ భావిస్తోంది. ముందుగా హైకోర్టులో ఎన్నికలలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రీపోలింగుకు ఆదేశించాలని పిటిషన్ వేసింది. అయితే ఎన్నికల కమిషన్ విధుల్లో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. దీంతో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల కౌంటింగ్ కూడా పూర్తయి ఫలితాలను ప్రకటించారు. మాజీ సీఎం జగన్ స్వస్థలంలో ఎదురైన ఓటమితో తీవ్రంగా కుంగిపోతున్న వైసీపీ.. అధికార పార్టీ అక్రమాలు చేసిందని ఆరోపిస్తూ అసలు సజావుగా ఎన్నికలు జరగలేదని అంటోంది. తమ వాదనకు మద్దతుగా ఎన్నికల కమిషన్ నుంచి పోలింగ్ నాటి వీడియో క్లిప్పులు ఇవ్వాలని దరఖాస్తు చేసిందని చెబుతున్నారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పక్క మండలాలు, నియోజకవర్గాలకు చెందిన వారు వచ్చి స్థానికుల పేరుతో ఓట్లు వేశారని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి సంబంధించి కొన్ని ఫొటోలు, వీడియోలు విడుదల చేసింది. అయితే వీటిని మార్ఫింగ్ చేశారని టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. ఇదే సమయంలో మాజీ మంత్రి అంబటి తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఓ వీడియోను టీడీపీ ప్రస్తావిస్తోంది. పశ్చిమబెంగాల్ వీడియోను తీసుకువచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపణలను తిప్పికొడుతోంది. అయితే తమ వాదన కరెక్ట్ అని నిరూపించుకోడానికి ఎన్నికల కమిషన్ రికార్డు చేసిన సమాచారం తెప్పించుకోవడం ఒకటే మార్గమని భావించిన వైసీపీ.. పోలింగుకు సంబంధించి సమగ్ర వివరాలు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు చెబుతున్నారు.పోలింగు జరుగుతున్నప్పుడు నమోదు చేసిన వెబ్ కాస్టింగు సమాచారంతోపాటు పోలింగ్ కేంద్రాల వెలుపల సీసీ కెమెరా రికార్డింగులు, పోలింగ్ అధికారి నమోదుచేసిన డైరీ, ఏజెంట్ల వివరాలు, ఫామ్-12, ఫామ్-32 వంటివాటిని ఇవ్వాలని కోరుతోంది. అయితే వైసీపీ ఇలా అడగడాన్ని గొంతెమ్మ కోర్కెలుగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని, ఎక్కడైనా అల్లర్లు, మూకదాడులు జరిగితే మీడియాలో వచ్చేది కదా? అంటూ టీడీపీ ప్రశ్నిస్తోంది. వైసీపీకి సొంత మీడియా ఉన్నా, ఎక్కడా అల్లర్లు, అక్రమాలు జరిగినట్లు రికార్డు కాలేదని, ఎన్నికల కమిషన్ వీడియోల్లో కూడా ఇదే కనిపిస్తోందని అంటున్నారు. అయితే తమ ఓటమిని అంగీకరించని వైసీపీ, ఎన్నికల కమిషన్ నుంచి తీసుకున్న సమాచారంతో ఏం చేయనుందనేది ఉత్కంఠ రేపుతోంది.

## సోమవారం ద్వై, శుక్రవారం త్రై.. ఈసారి కాకపోతే పరిస్థితి?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉక్రెయిన్ – రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవిరామంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ఇప్పటికే అలాస్కాలో భేటీ అయ్యారు. అనంతరం సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశం అంశం తెరపైకి వచ్చింది.



అవును... ఉక్రెయిన్ – రష్యా యుద్ధం ఆగాలని అటు అగ్రరాజ్యంతో పాటు ఇటు యూరోపియన్ కంట్రీలు బలంగా కోరుకుంటున్నాయి. ఈ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సోమవారం ట్రంప్ తో భేటీ అవ్వనున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ భేటీ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సమయంలో... ఫిన్ లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ లేదా నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే జెలెన్ స్కీతో పాటు రావచ్చని పొలిటికో నివేదించింది. స్టబ్, రుట్టే ఇద్దరూ ట్రంప్ తో సత్సంబంధాలను కొనసాగిస్తూ దౌత్యపరమైన బఫర్ లుగా వ్యవహరిస్తారు. ఈ సమయంలో ట్రంప్ – జెలెన్ స్కీల మధ్య ఎలాంటి ఘర్షణ జరగకుండా నిరోధించడం వీరి పని అని అంటున్నారు.

**త్వరలో త్రైపాక్షిక భేటీ!:**

అటు పుతిన్ తో భేటీ ముగిసిన అనంతరం సోమవారం జెలెన్ స్కీతోనూ చర్చలు జరగనున్న నేపథ్యంలో... త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం గురించి ట్రంప్ జెలెన్ స్కీ ఫోన్ లో మాట్లాడుకొన్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశాన్ని ఆగస్టు 22న ఏర్పాటు చేయాలని అమెరికా అధ్యక్షుడు యోచిస్తున్నట్లు ఆ దేశ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ విషయాన్ని పుతిన్ తో సమావేశం అనంతరం ట్రంప్ యూరోపియన్ నాయకులతో చెప్పినట్లు సమాచారం.

ఇదే విషయంపై జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ.. సోమవారం ట్రంప్, జెలెన్ స్కీల మధ్య సమావేశం జరిగిన అనంతరం ముగ్గురు నేతల మధ్య త్రైపాక్షిక సమావేశాం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. యుద్ధం ముగింపుపై సోమవారం కీలక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

కాగా.. ఉక్రెయిన్ తో యుద్ధం గురించి ఇటీవల అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్ లు భేటీ అయ్యి రెండున్నర గంటలకు పైగా చర్చించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఎలాంటి ఒప్పంద ఫలితమూ రాలేదు కానీ... చర్చలు సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. సమావేశం గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్ స్కీ చేతుల్లోనే ఉందని అన్నారు.

## షాకింగ్... మ్యూజిక్ సిస్టంలో బాంబు... ప్రేమించిన మహిళ భర్తకు గిఫ్ట్!

కాలేజీ రోజుల్లో ఓ వ్యక్తి, ఒక అమ్మాయిని ప్రేమించాడు.. అయితే, అది కాస్తా వన్ సైడ్ లవ్ గానే మిగిలిపోయింది. ఈ క్రమంలో సదరు యువతికి ఇటీవల వివాహం జరిగింది. ఈ సమయంలో తాను ప్రేమించినామె భర్తను ఎలాగైనా అంతమొందించాలని నిందితుడు కుట్రపన్నాడు. అందుకు అతడు ఎంచుకున్న దారి.. మ్యూజిక్ సిస్టంలో స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, ఆ మహిళ భర్తకు బహుమతిగా పంపడమే.అవును... ఛత్తీస్ గఢ్ కు చెందిన 20 ఏళ్ల ఎలక్ట్రీషియన్.. మ్యూజిక్ సిస్టమ్ స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, తాను ప్రేమించిన మహిళ భర్తకు బహుమతిగా పంపాడని పోలీసులు ఆదివారం తెలిపారు. నిందితుడు ఆన్ లైన్ ట్యుటోరియల్స్ ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేసి, ప్లగిన్ చేసినప్పుడు పేలిపోయేలా దానిని రూపొందించాడని తెలిపారు. అతని గూగుల్ హిస్టరీ ఈ విషయాన్ని బహిర్గతం చేసిందని అన్నారు. దీంతొ... ఈ కేసులో ప్రధాన నిందితుడు వినయ్ వర్మతో పాటు మరో ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఖైరాఘర్ – చుయిఖాదన్ – గండాయ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) లక్ష్య శర్మ తెలిపారు. మిగిలినవారు... పరమేశ్వర్ వర్మ (25), గోపాల్ వర్మ (22), ఘసిరామ్ వర్మ (46), దిలీప్ ధీమార్ (38), గోపాల్ ఖేల్వార్, ఖిలేష్ వర్మ (19)గా వెల్లడించారు.మూడు, నాలుగు రోజుల క్రితం నకిలీ ఇండియా పోస్ట్ లోగోతో అందంగా గిఫ్ట్ ప్యాక్ చేయబడిన అనుమానాస్పద పార్శిల్ డెలివరీ చేయబడినప్పుడు ఈ కుట్ర వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఆ పార్శిల్ అఫ్సర్ ఖాన్ పేరు మీద వచ్చిందని.. ఆయనను లక్ష్యంగా చేసుకునే పంపించారని.. అయితే ఆ పార్శిల్ అనుమానాస్పదంగా ఉందని గుర్తించిన ఖాన్ వెంటనే పోలీసులకు సమాచారం అందించాడని తెలిపారు.ఈ సమయంలో రంగంలోకి దిగిన



బాంబ్ స్క్వాడ్ ఆ ప్యాకింగ్ ని పరిశీలించగా... కొత్త స్పీకర్ లోపల సుమారు 2 కిలోల ఐఈడీని దాచిపెట్టినట్లు కనుగొన్నట్లు ఎస్పీ తెలిపారు. ఆ ఐఈడీకి కరెంట్ సప్లై అవ్వగానే పేలిపోయేలా అది రూపొందించబడిందని తేలిందని తెలిపారు. ఇందులో జెలటిన్ స్టిక్స్ ను ప్రాథమిక పేలుడు పదార్థంగా ఉపయోగించారని వెల్లడించారు.

వాస్తవానికి ఎలక్ట్రీషియన్ అయిన వర్మ.. స్పీకర్ ను కొనుగోలు చేసి ఆన్ లైన్ ట్యుటోరియల్ లను ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేశాడని.. అతని మొబైల్ ఫోన్ లోని గూగుల్ హిస్టరీలో "పోలీసులకు దొరక్కుండా బాంబుతో ఒక వ్యక్తిని చంపడం ఎలా? " అనే విషయం సెర్చ్ చేసినట్లు ఉందని ఎస్పీ శర్మ తెలిపారు.

## హ్యూమన్ ట్రాఫికింగ్..! ఒక్కసారిగా ఉలిక్కిపడిన హైదరాబాద్



భాగ్యనగరంలో మైనర్ల అక్రమ రవాణా ముఠాల దారుణాలు మరోసారి బయటపడ్డాయి. బంగ్లాదేశ్‌కు చెందిన 15 ఏళ్ల బాలిక ఆరు నెలలుగా దళారుల చెరలో మగ్గుతున్నది. చివరికి ధైర్యం చేసి బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లోకి చేరి తన వేదనను వెల్లడించింది.

**మాయమాటలతో వలలోకి**

ఢాకాకు చెందిన రూపా అనే మహిళ పర్యటన పేరుతో భారత్‌కి తీసుకెళ్తానని నమ్మబలికిందని బాలిక పోలీసులకు తెలిపింది. బోటులో సరిహద్దు దాటి, రైలు మార్గంలో హైదరాబాద్ చేరుకున్న తరువాత ఆమెను 20 వేలకు అమ్మేశారు. దీంతో బాధితురాలు బలవంతంగా వ్యభిచార కూపంలోకి నెట్టబడింది.

**హోటళ్లలో బలవంతం**

దళారులు హోటళ్లలో కస్టమర్లకు దగ్గరకు తీసుకెళ్లేవారని బాలిక చెప్పింది. మహమ్మద్ సమీర్ అనే వ్యక్తి తరచూ తనను కస్టమర్ల దగ్గరికి తీసుకెళ్లేవాడని వివరించింది. ఒక సందర్భంలో పోలీస్‌స్టేషన్ కనిపించగానే పరుగెత్తి లోపలికి చేరి సహాయం కోరిందని వివరించింది.

**బాలిక ధైర్యం.. ముఠా ఆగడాలు బహిర్గతం**

చెల్లుబాటు అయ్యే పత్రాలు లేవనే భయంతో ఇంతకాలం నోరెత్తలేదని, జైలుకు పంపుతారేమోనని కలవరపడ్డానని బాలిక పేర్కొంది. కానీ చివరికి చేసిన ప్రయత్నం ముఠా ఆకృత్యాలను బట్టబయలు చేసింది.

**తల్లిదండ్రుల అన్వేషణలో పోలీసులు**

బంగ్లాదేశ్‌లో ఆమె తల్లిదండ్రులను కనుగొనడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ లో ఇటీవలి కాలంలో మైనర్ల అక్రమ రవాణా విపరీతంగా పెరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**పెరుగుతున్న ముప్పు**

రాజ్యసభలో సమర్పించిన గణాంకాల ప్రకారం, ఇటీవల 1,301 మంది మైనర్లు హైదరాబాద్ లో అక్రమ రవాణాకు గురయ్యారు. నకిలీ గుర్తింపులతో బంగ్లాదేశ్ నుంచి వలసలు జరుగుతున్నాయని అధికారులు ధృవీకరించారు. అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక దాడులు జరుగుతున్నా ఈ ముఠాలు నియంత్రణలోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**కఠిన చర్యలే మార్గం**

ఈ ఘటన మరోసారి చాటింది. మైనర్ల రక్షణ కోసం కఠిన పర్యవేక్షణ, ప్రజల సహకారం, అంతర్జాతీయ సమన్వయం అత్యవసరమని రూఢీ చేసింది.

**బాధితులకు అండగా నిలిస్తేనే..**

15ఏళ్ల బాలిక చేసిన ధైర్యానికి పోలీసులు అండగా నిలిచారు. ఇలా మోసపోయిన బాలికలకు సమాజం కూడా భరోసా ఇచ్చినప్పుడు మానవ అక్రమ రవాణా ముఠాల నుంచి బయటపడతారు. బాలికల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మాయమాటలతో మోసగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే హ్యూమన్ ట్రాఫికింగ్ ను నిర్మూలించవచ్చు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## చినబాబు క్యాడర్ కు మంచి కిక్కు ఇస్తున్నట్లుందిగా?

తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో, హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించేవారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు.

**చంద్రబాబు సాఫ్ట్ కార్నర్...**

1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మారుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నాయుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుందేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదు.

**రెడ్ బుక్ నుంచి పులివెందుల వరకూ...**

ఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది.

**తగిన రీతిలో బదులివ్వడం...**

అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి .. కత్తి.. కేసుకు.. కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్నప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

# ఈ ఐదు హ్యాబిట్స్ మీకు ఉంటే..
# మంచి ఆరోగ్యం సొంతం

## నిత్యం వ్యాయామాలు చేయాల్సిందే

## పోషకాహారం తీసుకోవాలి

## ప్రతి రోజూ 7-9 గంటల పాటు నాణ్యమైన నిద్ర

## ఒత్తిడి ఎక్కువ కాకుండా చర్యలు తీసుకోవాలి

ఆరోగ్యంగా ఉండాలని కోరుకోని వారు ఉండరు. కానీ, మిగతా విషయాల పట్ల ఉన్న శ్రద్ధ ఆరోగ్యం విషయంలో చూపించరు. దీంతో క్రమంగా ఆరోగ్యానికి నష్టం జరుగుతుంటుంది. నడి వయసుకే ఎన్నో ఆరోగ్య సమస్యలు మొదలవుతుంటాయి. సాధారణంగా 60 ఏళ్లు దాటిన వారికి వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలు రావడం సహజం. కానీ 30-40 ఏళ్లకే ఆరోగ్యం విషయంలో సమస్యలు రావడం అంటే కచ్చితంగా శ్రద్ధ తీసుకోవాల్సిందే. 30-40 ఏళ్లకే వృద్ధాప్యపు ఛాయలు రాకూడదని కోరుకుంటే, 50 ఏళ్లు దాటినా నడి వయసు వారి మాదిరే యవ్వనంగా కనిపించాలంటే అదేమీ పెద్ద కష్టమైన విషయం కాదు. కాకపోతే కొన్ని చర్యలను పాటించాల్సి ఉంటుంది.
వృద్ధాప్యంలో కణాలు దెబ్బతినడం, క్షీణించడం మొదలవుతుంది. కణాల మధ్య మెరుగైన కమ్యూనికేషన్ ప్రక్రియ బలహీనపడుతుంది. కొన్ని చర్యల ద్వారా ఈ ప్రక్రియలను నిలువరించామంటే యవ్వనంగా ఉండొచ్చు.
రోజువారీ వ్యాయామాలు జీవన విధానంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం ఐదు రోజుల పాటు, రోజుకు 30-45 నిమిషాల పాటు చేయాల్సి ఉంటుంది. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, ఏరోబిక్ వ్యాయామాలు, జిమ్ లో కసరత్తులు ఏవైనా కావచ్చు. ముఖ్యంగా గుండె బలపడడానికి వ్యాయామాలు ఉంటాయి. వాటిని కూడా చేయాలి.
ఆహారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏదో ఒకటి లేదంటే రుచికరమైనది తినేశామంటే కుదరదు. తీసుకునే ఆహారం ఏదైనా కానీ, అందులో పోషకాలు ఉండాలి. ముడి ధాన్యాలు, తృణ ధాన్యాలు, కూరగాయలు, ఆకుపచ్చని



కూరగాయలు తీసుకోవాలి. అదే సమయంలో చక్కెరలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, స్నాక్స్ తీసుకోకూడదు.
ఇక నాణ్యమైన నిద్ర చాలా అవసరం. రోజులో 7 నుంచి 9 గంటల వరకు నిద్ర పోవచ్చు. కాకపోతే ఈ నిద్ర కూడా కలత నిద్ర అవ్వకూడదు. అవాంతరాల్లేని నాణ్యమైన, గాఢనిద్ర అవ్వాలి. ఇందు కోసం నిద్రకు గంట ముందు నుంచి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను వినియోగించకూడదు. పడకగదిలో వెలుతురు లేకుండా చూసుకోవాలి. నిద్రకు, రాత్రి భోజనానికి మధ్య 2 గంటల విరామం ఉండాలి.
ఒత్తిడి లేకుండా చూసుకోవడం కూడా ఆరోగ్యం పరంగా అత్యంత అవసరం. ఒత్తిడి ఎక్కువైపోతే కణాలకు నష్టం జరుగుతుంది.
మధుమేహం, బీపీ, కేన్సర్, గుండె జబ్బుల వంటి సమస్యలు స్ట్రెస్ వల్ల వస్తాయని ఎన్నో అధ్యయనాల్లో వెల్లడైంది. ఆదుర్దాగా కాకుండా కాస్త నిదానంగా పనులు చేసుకోవడం, సమయానికి ముందుగానే బయల్దేరడం, మెడిటేషన్, యోగాసనాలు స్ట్రెస్ నుంచి విముక్తి కల్పిస్తాయి.
ఇక సామాజిక సంబంధాలు కూడా మన ఆరోగ్యం విషయంలో ప్రభావం చూపిస్తాయి. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగినంత సమయం గడపాలి.


# కిడ్నీల ఆరోగ్యానికి మంచి నీళ్ల సాయం... అంతా ఇంతా కాదు!

**జీవరాశి మనుగడకు కీలకంగా ఉన్న మంచినీరు**

**శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలంటున్న నిపుణులు**

**తగినంత నీరు తాగకపోతే యూరిక్ యాసిడ్ పేరుకుపోయే ప్రమాదం**

**కిడ్నీలో రాళ్లు, గౌట్ వంటి సమస్యలకు ప్రధాన కారణం యూరిక్ యాసిడ్**



భూమిపై జీవానికి ప్రాణాధారం నీరు. మనిషి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర నీటిదే. ముఖ్యంగా కిడ్నీల పనితీరుకు తోడ్పాటు అందిస్తూ మంచి నీరు అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే, నీళ్లు కిడ్నీల ఆరోగ్యాన్ని ఎలా కాపాడతాయో చూద్దాం!
మానవ దేహంలోని వ్యర్థాలు మలమూత్రాల రూపంలో విసర్జితమవుతాయని తెలిసిందే. మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ వంటి ఘాటైన పదార్థాలు బయటికి పోతాయి. కొన్నిరకాల పదార్థాలు తిన్నప్పుడు, కూల్ డ్రింక్స్, మద్యం సేవించినప్పుడు శరీరంలో యూరిక్ యాసిడ్ అధిక మొత్తంలో పేరుకుపోతుంది. దీన్ని బయటికి పంపించే పని కిడ్నీలదే.
అయితే నీరు తక్కువగా తాగడం వల్ల శరీరంలో పెరిగిపోయిన యూరిక్ యాసిడ్ నిల్వలను కిడ్నీలు పూర్తిగా విసర్జించలేవు. దాంతో కిడ్నీలో రాళ్లు, గౌట్ వంటి కీళ్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇలాంటి సమస్యలతో వైద్యుల వద్దకు వెళితే, వారు వీలైనంత అధికంగా మంచినీళ్లు తాగమనే చెబుతారు. మంచినీళ్లు తాగడం వల్ల రక్తంలోని యూరిక్ యాసిడ్ పల్చబడుతుంది. అప్పుడది కిడ్నీల ద్వారా వడపోతలకు గురై వ్యర్థాలు మూత్రం ద్వారా వెలుపలికి వచ్చేస్తాయి. నీళ్లు సరిగా తాగకపోతే, మూత్రం మరింత గాఢతను సంతరించుకుంటుంది . కిడ్నీలు యూరిక్ యాసిడ్ ను వడపోయడంలో సమర్థవంతంగా పనిచేయలేవు. అలాంటప్పుడు యూరిక్ యాసిడ్ శరీరంలో అధిక మొత్తంలో పోగుపడుతుంది. అది ఘనీభవించి రాళ్లుగా మారుతుంది. ఇతర అనారోగ్య సమస్యలు కూడా మొదలవుతాయి.
శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉత్పత్తికావడానికి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒబేసిటీతో బాధపడుతున్న వారిలో యూరిక్ యాసిడ్ స్థాయిలు అధికంగా ఉంటాయని తెలిపారు. మంచినీళ్లు ఎక్కువగా తాగకపోవడం వల్ల ఆరోగ్యకరమైన శరీర బరువును కొనసాగించలేరని, ఇలాంటివాళ్లు బరువు పెరగడమో, ఊబకాయులుగా మారడమో జరుగుతుందని, దాంతో యూరిక్ యాసిడ్ తో కలిగే సమస్యల బారినపడుతుంటారని నిపుణులు వివరించారు. లేకపోతే కిడ్నీలపై విపరీతమైన భారం పడుతుందని, క్రమంగా ఇది కిడ్నీల వైఫల్యానికి దారితీస్తుందని వివరించారు. ఇలాంటి సమస్యల బారినపడకూడదనుకుంటే అందుకు నీళ్లే ఔషధం అని స్పష్టం చేశారు. నీళ్లు కిడ్నీల పనితీరునే కాకుండా, విషపదార్థాల ఏరివేతలో సహాయపడే కాలేయానికి తోడ్పాటునందిస్తాయని తెలిపారు. శరీరంలో హానికర పదార్థాల వడపోతకు సహకరించే ఏ అవయవానికైనా మంచి నీళ్లే మంచి మిత్రుడు అనొచ్చని పేర్కొన్నారు.



మౌని రాయ్ ఇన్‌స్టాగ్రామ్ లో తన కొత్త ఆదివారం పోస్ట్‌లో మెరుస్తోంది

# తప్పు తెలుసుకుని మళ్లీ అదే బాటలోకి..

ఇండస్ట్రీలో ఎప్పుడెలాంటి పరిస్థితులు ఎదురవుతాయో ఎవరూ చెప్పలేం. కొన్నిసార్లు ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారితే, మరికొన్ని సార్లు అదే ఒక్క సినిమా వారి కెరీర్ ను చాలా డ్యామేజ్ చేస్తోంది. ఎన్నో ఆశలు పెట్టుకుని చేసిన సినిమాలు డిజాస్టర్లుగా మారితే, అసలెలాంటి ఆశలు లేకుండా చేసిన సినిమాలు మాత్రం సూపర్ హిట్లు గా మారి అందరినీ ఆశ్చర్యపరుస్తాయి.

### తప్పు తెలుసుకున్న అంజలి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన గేమ్ ఛేంజర్ సినిమాపై తెలుగమ్మాయి అంజలి కూడా రిలీజ్ కు ముందు ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఆ సినిమా తన కేరీర్లో గేమ్ ఛేంజర్ గా మారుతుందని అంజలి ఓ రకంగా అనుకుంటే ఆ సినిమా ఫలితం మరో రకంగా గేమ్ ఛేంజర్ గా నిలిచింది. ఆ సినిమా డిజాస్టర్ అవడంతో అంజలి తాను



తీసుకున్న డెసిషన్ కరెక్ట్ కాదని తెలుసుకుని, రిలీజ్ తర్వాత కూడా ఎక్కడా ఆ సినిమా గురించి మాట్లాడలేదు.

### లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై ఇంట్రెస్ట్

సౌత్ లోని స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అంజలి, తన నేచురల్ యాక్టింగ్ తో ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. కొన్నాళ్ల పాటూ హీరోల సరసన హీరోయిన్ గా నటించిన అంజలి ఆ తర్వాత అందరి మాదిరిగానే లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై ఇంట్రెస్ట్ చూపించి, గీతాంజలి, చిత్రాంగద, గీతాంజలి మళ్లీ వచ్చింది లాంటి సినిమాలు చేసి ఎంతోమంది పేరుతో పాటూ పలు అవార్డులను కూడా గెలుచుకుంది. కానీ మధ్యలో గేమ్ ఛేంజర్ ఆఫర్ రావడంతో వాటన్నింటినీ పక్కన పెట్టి దానిపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్న అంజలికి ఆ సినిమా ఎంతో నిరాశను మిగల్చడంతో ఇప్పుడు తిరిగి తన కెరీర్ పై ఫోకస్ చేసి పాత దారిలోకే వెళ్తోంది. అందులో భాగంగానే ఓ లేడీ ఓరియెంటెడ్ థ్రిల్లర్ ను చేయబోతుంది అంజలి. సాఫ్ట్‌వేర్ సుధీర్, గాలోడు ఫేమ్ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఓ సినిమాకు అంజలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే కాకుండా శుక్రవారం ఆ సినిమాను హైదరాబాద్ లో మొదలు కూడా పెట్టింది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ లో అంజలి చాలా పవర్‌ఫుల్ రోల్ చేయనున్నట్టు తెలుస్తోంది.

# పిరియాడిక్ లవ్ స్టోరీ.. హీరో ఒక్కడే..?

మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ సొంత భాషలో కెరీర్ ఎలా ఉందో కానీ తెలుగులో మాత్రం స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్నాడు. దుల్కర్ సినిమా అంటే చాలు తెలుగులో సూపర్ హిట్ అనే బలమైన సెంటిమెంట్ ఏర్పరచుకున్నాడు. మహానటిలో జెమిని గణేషన్ రోల్ కి దుల్కర్ ని చూసి మెచ్చిన తెలుగు ఆడియన్స్ వరుసగా అతని సినిమాలను ఆదరిస్తున్నారు. మహానటి తర్వాత సీతారామం, ఆ తర్వాత లక్కీ భాస్కర్ ఇలా వరుస హిట్లు పడ్డాయి.

### మహానటి కోసం దుల్కర్..

ముఖ్యంగా వెరైటీ కథ అది కూడా పీరియాడికల్ మూవీ ఐతే దానికి దుల్కర్ ని తీసుకుంటున్నారు. మహానటిలో ఐతే జెమిని గణేశన్ కోసం దుల్కర్ ని తీసుకున్నారు. సీతారామంలో మాత్రం హను తెలుగు హీరో ఒకరిని అనుకున్నా అది సెట్ అవ్వక దుల్కర్ చేశాడు. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇక లక్కీ భాస్కర్ కూడా ఒకప్పటి కథలానే చెప్పారు.

ఐతే తెలుగు మేకర్స్ దుల్కర్ తో పీరియాడికల్ కథలే చేస్తున్నాడు. పీరియాడికల్ లవ్ స్టోరీస్, ఇంకా ఒకప్పటి కథలు ఐతే చాలు అది దుల్కర్ తోనే చేయాలని ఫిక్స్ అవుతున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ కాంత సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా కూడా పీరియాడికల్ మూవీగానే వస్తుందట. ఈ మూవీలో రానా కూడా నటిస్తున్నాడు. భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది.

### పాపులారిటీతో కెరీర్ బిజీ..

దుల్కర్ టేకప్ చేశాడు కాబట్టి కచ్చితంగా సినిమా సంథింగ్ స్పెషల్ అనేలా ఉంటుంది. కాంత తో పాటు దుల్కర్ సొంత భాష మలయా ళంలో మరో రెండు సినిమాలు చేస్తున్నాడు.



మొత్తానికి తెలుగులో దుల్కర్ కి వచ్చిన ఈ పాపులారిటీ అతని కెరీర్ ని బిజీ చేశాయి. ఎంతగా అంటే సొంత భాషలో సినిమా తీసే టైం లేకుండేలా చేశాయి.దుల్కర్ రానున్న సినిమాలు కూడా ప్రేక్షకులను అలరించేలా ఉంటాయని అనిపిస్తుంది. కాంతా సినిమా భాగ్య శ్రీ కోసం ఇద్దరు హీరోల మధ్య ఫైట్ జరిగేలా ఉంది. దుల్కర్ కి ఈ సినిమా కూడా హిట్ పడితే ఇక అతని రేంజ్ వేరేలా ఉంటుంది. కాంత ఎలా ఉంటుంది.. దుల్కర్ మరోసారి ఎలాంటి కథతో ఆడియన్స్ ముం దుకొ స్తున్నాడు అన్నది చూడా లి. అతను హీరోగా అనుకుంటే చాలు పీరియాడికల్ మూవీనే అవుతుంది. అది అలా కావాలని జరగకపోయినా ఈ కోఇన్సిడెన్స్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది.



సారా గుర్పాల్ తన ప్రకాశవంతమైన వైబ్‌తో మన హృదయాల్లోకి జారిపోయింది